
క్లుప్తంగా

ఎన్నికల నిర్వహణకు పక్కా ఏర్పాట్లు

● కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు అర్బన్: ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పక్కా ఏర్పాట్లు చేశామని, సమగ్ర పర్యవేక్షణ ఎంతో కీలకమని కలెక్టర్ దినేష్‌కుమార్ అన్నారు. ప్రకాశంభవనం నుంచి నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, ఏఆర్‌ఓలు, ఎంపీడీఓలతో బుధవారం వీడియో సమావేశం నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల్లోకి ఓటర్ల రాకపోకలను క్రమబద్ధీకరించేలా బారికేడ్‌లు, లైటింగ్, మైక్ సిస్టం, ఒకే ప్రాంతంలో ఒకటి కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉంటే ఓటర్లకు సహాయపడేలా హెల్ప్‌డెస్కులు, వైద్య శిబిరం, తాగునీరు, పార్కింగ్ సదుపాయం తదితర విషయాల్లో ఎటువంటి లోపం లేకుండా చూడాలన్నారు. పోలింగ్ రోజు అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. పోలింగ్ కేంద్రాల సమీపంలో ఇటుకలు, కర్రలు, భవన నిర్మాణాలకు వినియోగించే ఎటువంటి సామగ్రి లేకుండా చూడాలన్నారు. పోలింగ్ ప్రక్రియ మొత్తం కవర్ అయ్యేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ, డీఆర్‌ఓ శ్రీలత ఇతర అధికారులు పాల్గొన్నారు.

గుండ్లమోటుకు వర్షం నీరు



గుండ్లమోటులో పారుతున్న వర్షం నీరు

గిద్దలూరు రూరల్: గిద్దలూరు మండలం నల్లమల అటవీ ప్రాంతంలో మంగళవారం రాత్రి కురిసిన వర్షం కారణంగా వెంకటాపురంతాండా సమీపంలోని గుండ్లమోటుకు వర్షం నీరు చేరింది. వేసవిలో చుక్క నీరు లేకుండా పోయిన గుండ్లమోటు వాగులో వర్షం నీరు పారడంపై చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. వర్షం కారణంగా వాతావరణం కొంత మేర చల్లబడటంతో ప్రజలు వేసవితాపం బయటపడి ఊపిరిపీల్చుకున్నారు.

కాపులకు చంద్రబాబు తీరని అన్యాయం

- జగనన్నతోనే కాపులకు న్యాయం
- కాపులంతా ఆలోచించి వైఎస్సార్ సీపీకి తమ మద్దతు తెలపండి
- కాపు సోదరులకు బూచేపల్లి కుటుంబం విజ్ఞప్తి



బూచేపల్లికి ఘనస్వాగతం పలుకుతున్న స్థానికులు

దర్శి: ఇచ్చిన మాటకు కట్టుబడి మేనిఫెస్టోలో చెప్పిన దాని కంటే ఎక్కువ సాయం చేసిన వ్యక్తి సీఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివ ప్రసాద్‌రెడ్డి అన్నారు. పట్టణంలో సందువారిపాలెం, ఎదురువారి బజారులలో బుధవారం మన దర్శి మన శివన్న ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత లక్ష్మీ గణపతి స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

ఈ సందర్భంగా బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాపులంతా వైఎస్సార్ సీపీకి మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. 2014లో చంద్రబాబు హామీ మేరకు కాపులకు ఏడాదికి వెయ్యి కోట్ల చొప్పున ఐదేళ్లకు రూ.5 వేలు కోట్లు చెల్లిస్తానని హామీ ఇచ్చి..అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదేళ్లలో కేవలం రూ.1340 కోట్లు మాత్రమే చెల్లించి మోసం చేశాడన్నారు. సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 2019లో కాపులకు ఏడాదికి రెండు వేల కోట్లు చొప్పున ఐదేళ్లకు రూ.10వేల కోట్లు కేటాయిస్తానని హామీ ఇచ్చి..ఐదేళ్లలో రూ.34 వేల కోట్ల సాయం అందించారన్నారు. 2019 నుంచి 2023 వరకు కాపునేస్తం ద్వారా రూ. 2029.92 కోట్లు కాపు నేస్తం ద్వారా అందజేశారని చెప్పారు. డీబీటీ ద్వారానే కాపులకు నేరుగా తమ ఖాతాలకు రూ. 26,232.93 కోట్లు నగదు ఖాతాల్లో జమయ్యాయన్నారు. నాన్‌డీబీటీ కింద మరో రూ.7,772.19 కోట్లు కాపులకు అందించారన్నారు. జగన్ హయాంలోనే కాపులకు న్యాయం జరిగిందన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్‌గుర్తుపై ఓట్లేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ అమ్మఒడి, చేయూత, ఆసరా వంటి పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపాయన్నారు. పేద పిల్లల కోసం ఇంగ్లిష్ మీడియం స్కూల్ ప్రవేశపెట్టిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదన్నారు. బూచేపల్లి కుటుంబం అందరికీ సాయం చేసే మంచి గుణమని చెప్పారు. 20 ఏళ్లుగా నియోజకవర్గంలో సేవలందిస్తున్నామని చెప్పారు. రానున్న ఎన్నికల్లో ప్రజలంతా వైఎస్సార్ సీపీకి మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీపీ సుధాఅచ్చయ్య, పట్టణ అధ్యక్షుడు కట్టెకోట హరీష్, జేసీఎస్ కన్వీనర్ ఎదురుకోటిరెడ్డి, నెడ్‌కాప్ డైరెక్టర్ సానికొమ్ము తిరుపతిరెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కేసరి రాంభూపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సోముదుర్గారెడ్డి, రైతువిభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారెడ్డి సుబ్బారెడ్డి , మాజీ ఎంపీపీ ఇత్తడి దేవదానం, వైఎస్సార్ సీపీ నాయకులు ఎదురు శ్రీనివాసరెడ్డి, ఎదురు నారాయణ రెడ్డి, నారాయణ, వెన్నపూస మణి, సంజీవరెడ్డి, కర్నా రమణారెడ్డి, కోటి, సుశీలాప్రతాప్, గర్నెపూడి సామ్యేల్, కర్నా వెంకటరెడ్డి, గంజి వెంకటేశ్వరరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పేదల ఉసురు తీసిన చంద్రబాబు

- వలంటీర్ వ్యవస్థపై దుర్మార్గంగా కుట్ర
- చంద్రబాబు ఫిర్యాదులు, ఈసీ నిర్ణయాలు వెరసి 70 మంది బలి
- ఆన్‌గోయింగ్ పథకాలపై ఈసీ ఆంక్షలు సరికాదు
- ఒక్కో రాష్ట్రంలో ఒక్కోరకంగా ఈసీ నిబంధనలు విధించడం వివక్ష ప్రదర్శించడమే
- హైకోర్టు నిర్ణయం సానుకూలంగా ఉంటుందని భావిస్తున్నాం
- లిడ్ క్యాప్ చైర్మన్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కాకుమాను రాజశేఖర్



ఒంగోలు: వృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలంగా మంచంలో ఉండిపోయిన వారికి ఇంటివద్దకే అందాల్సిన పెన్షన్ వలంటీర్ల ద్వారా అందకుండా చేసి చంద్రబాబు 70 మంది పేదల ఉసురు తీశారని లిడ్ క్యాప్ చైర్మన్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కాకుమాను రాజశేఖర్ అన్నారు. బుధవారం స్థానిక వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. వలంటీర్ల వ్యవస్థపై ఆది నుంచి చంద్రబాబుకు కడుపుమంటే అన్నారు. అందులో భాగంగానే వారి గురించి తీవ్రమైన వ్యాఖ్యలు చేసి వారి మనోభావాలను దెబ్బతీశారన్నారు. ఎన్నికల సమయంలో వలంటీర్ల వ్యవస్థ ద్వారా పెన్షన్లు అందిస్తే వైఎస్సార్ సీపీ పట్ల పెన్షనర్లు కృతజ్ఞత కనబరుస్తారనే ఉద్దేశంతో వలంటీర్లతో పెన్షన్ పంపిణీ చేయవద్దంటూ ఈసీకి చంద్రబాబు ఫిర్యాదు చేయించడం, ఈసీ వెంటనే నిర్ణయం వెలువరించడంతో పెన్షన్ కోసం ఎండలో బ్యాంకులకు వెళ్లి పడిగాపులు కాసి దాదాపు 70 మంది మృత్యువాత పడ్డారన్నారు. చంద్రబాబు ఫిర్యాదు, ఈసీ నిర్ణయం వెరసి రాష్ట్రంలో ఇంతమంది ప్రాణాలను బలిగొందన్నారు. ఆన్‌గోయింగ్ పథకాలపై కూడా ఎన్నికల కమిషన్ అభ్యంతరాలు వ్యక్తం చేయడం ఆశ్చర్యంగా ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికలు జరుగుతుంటే కేవలం ఏపీలో మాత్రమే ఎన్నికల కమిషన్ ఆంక్షలు ప్రత్యేకంగా ఉండటంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతుందన్నారు. తెలంగాణలో రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వవచ్చు, రైతు బంధు ఇవ్వవచ్చు, కానీ.. ఏపీలో మాత్రం ఇన్‌పుట్ సబ్సిడీ, రాయితీతో కూడిన విత్తనాల పంపిణీని సైతం నిలిపివేయాలనే నిబంధనలు దేనికి సంకేతమో గమనించాలన్నారు. కానీ, 2019 ఎన్నికల సమయంలో కేవలం ఎన్నికలకు నాలుగు రోజుల ముందు కూడా అప్పటి టీడీపీ ప్రభుత్వం పసుపు–కుంకుమ (న్యూ స్కీమ్) పేరుతో రూ.3,900 కోట్లను డ్వాక్రా మహిళలకు పంపిణీ చేసిందని గుర్తుచేశారు. అప్పుడు లేని అభ్యంతరం నేడు ఆన్‌గోయింగ్ స్కీములకు ఎందుకని కాకుమాను రాజశేఖర్ ప్రశ్నించారు. పథకాల నగదు విడుదలకు అభ్యంతరం చెప్పడం పట్ల ప్రజల్లో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ఇటువంటి వివక్ష పూరిత నిర్ణయాలు సరికాదని, ఇప్పటికే ఈ వ్యవహారం హైకోర్టు దృష్టికి చేరినందున హైకోర్టులో సానుకూల నిర్ణయం వెలువడుతుందని ఆశిస్తున్నామని అన్నారు. ఏపీ ప్రజలు ఆలోచనాపరులు, శక్తివంతులు అని, పేదల సంక్షేమంపై కన్నెర్ర చేసిన పార్టీలకు ఉనికి కూడా లేకుండా చేస్తారని ఆకాంక్షించారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ.610 కోట్లు, 7 లక్షల మంది రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ కింద రూ.847 కోట్లు, ఇంకా పేదల సంక్షేమానికి సంబంధించిన పలు పథకాలకు నిధులు నిలిపివేయించిన టీడీపీ కూటమి పార్టీలకు గుణపాఠం చెప్పేందుకు ప్రజానీకం సమాయత్తం కావాలన్నారు. ప్రస్తుతం పేదలు, పెత్తందారుల మధ్య జరుగుతున్న ఈ యుద్ధంలో పేదలే విజేతలుగా నిలవాలంటే.. ప్రతి పేదవాడు 13వ తేదీ ఉదయాన్నే తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ముందుకు రావాలని రాజశేఖర్ పిలుపునిచ్చారు.

చంద్రబాబు పాపం..

మరొకరికి శాపం

- పెన్షన్ కోసం ఎండలో బ్యాంకుకు వెళ్లి వ్యక్తి మృతి
- వలంటీర్లు ఇంటికెళ్లి పెన్షన్ అందించడాన్ని అడ్డుకున్న చంద్రబాబు



రామయ్య మృతదేహాన్ని అంబులెన్స్ నుంచి దించుతున్న బంధువులు

మద్దిపాడు: ఒకటో తేదీ ఉదయాన్నే వలంటీర్లు ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్ అందించే విధానాన్ని టీడీపీ అధినేత చంద్రబాబు అడ్డుకోవడం పలువురి పాలిట శాపంగా మారుతోంది. ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయించి వలంటీర్ల విధులను అడ్డుకుని చంద్రబాబు చేసిన పాపానికి మరో ప్రాణం పోయింది. మద్దిపాడు మండలంలోని బసవన్నపాలెం గ్రామంలో చోటుచేసుకున్న ఈ సంఘటన బుధవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామానికి చెందిన గుంతోటి రామయ్య ఈ నెల 6వ తేదీ పెన్షన్ తీసుకోవడానికి మద్దిపాడు బ్యాంకుకు కుమారుని సాయంతో మోటార్ బైక్‌పై ఎండలో వెళ్లాడు. అక్కడ క్యూలో నిలబడి పెన్షన్ తీసుకుని మధ్యాహ్నం మండుటెండలో కాలినడకన ఇంటికి చేరాడు. బసవన్నపాలెం హైస్కూల్ వద్దకు వెళ్లే సమయానికి స్పృహ తప్పి పడిపోయాడు. స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వారు ఒంగోలు ఆస్పత్రికి తీసుకెళ్లగా, అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందాడు. దీనిపై స్థానిక నాయకులు స్పందిస్తూ ఈ పాపం ఎవరిది చంద్రబాబూ అంటూ ప్రశ్నిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న మంత్రి మేరుగు నాగార్జున బుధవారం ఉదయం బసవన్నపాలెం చేరుకుని రామయ్య మృతికి సంతాపం తెలిపారు. వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జి భవాని ప్రసాద్‌ను మృతుని ఇంటికి పంపి మట్టి ఖర్చుల నిమిత్తం కొంత డబ్బును తన తరఫున మంత్రి అందించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మండవ అప్పారావు, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు గుంతోటి రవీంద్రనాథ్, తదితరులు వెళ్లి సంతాపం తెలిపారు.

వైఎస్సార్ సీపీని గెలిపిస్తేనే సంక్షేమం



కారుమంచిలో పర్యటిస్తున్న మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

టంగుటూరు: ఎన్నికల ముందు మోసపూరిత హామీలివ్వడం ఎన్నికల తరువాత మోసం చేయడం టీడీపీ నైజమని, వైఎస్సార్ సీపీని గెలిపిస్తేనే సంక్షేమం పథకాలు అందుతాయని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. కారుమంచిలో పల్లెపల్లెకు సిద్ధం కార్యక్రమం మంత్రి బుధవారం నిర్వహించారు. ముందుగా అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ అధికారం కోస చంద్రబాబు నాయుడు ఎన్నో అమలు కాని అబద్ధపు హామీలను ప్రజలకు ఇస్తున్నారన్నారు.

రాష్ట్రంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి, సీఎం జగనన్న పేరు చెబితే ఎన్నో పథకాలు గుర్తుకు వస్తాయని, చంద్రబాబు పేరు చెబితే దోచుకోవడం , దాచుకోవడం తప్ప ఏమి గుర్తు రావని విమర్శించారు. టీడీపీ ఎమ్మెల్యే స్వామీ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయక పోగా, తాను, తన నాయకులకు పేదలకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన మరుగు దొడ్ల దగ్గర నుంచి, నీరు – చెట్టులో అవినీతి, కాంట్రాక్టర్ల దగ్గర కమిషన్లు దోచేశారన్నారు. సిరిపురపు భాస్కర రెడ్డి, వైస్ ఎంపీపీలు రావెళ్ళ ప్రదీప్ కుమార్, దగ్గుమాటి సుమన్ రెడ్డి, నీరుకొండ సింగయ్య, గడియం శ్రీనివాసరెడ్డి, కాపా శ్రీనివాసరెడ్డి, బత్తుల శ్రీనివాసులు, మన్నం కోటేశ్వరరావు, ఆత్మకూరి శ్రీకాంత్, నీరుకొండ తిరుమలరావు, ముక్కు శ్రీనివాసులు, ముక్కు రవి, ఐనంపూడి రత్నం పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి భారీగా చేరికలు





మంత్రి సురేష్ సమక్షంలో పార్టీలో చేరిన ఆటో యూనియన్ ముస్లిందలు, దేవలం పల్లెపాలెం మత్స్యకారులు



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, బసిరెడ్డి పిచ్చిరెడ్డి



వెస్ట్ కట్టకిందపల్లెలో..



చెంచుపాలెంలో వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ కార్యకర్తలు



పామూరు పూసలగొందిలో..



కరోళ్లపాడులో..



రేణిమడుగులో..



కోడిగుంపల టీడీపీ వీడి వైఎస్సార్ సీపీలో చేరిన నేతలు

సింగరాయకొండ: మండలంలోని ఊళ్లపాలెం, సింగరాయకొండ గ్రామాలకు చెందిన పలు మత్స్యకార, ఆటో యూనియన్ ముస్లిం సోదరులు 36 కుటుంబాల వారు బుధవారం టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరారు. ఊళ్లపాలెం పంచాయతీ దేవలం పల్లెపాలెం మత్స్యకారులు 11 మంది, సింగరాయకొండ పంచాయతీకి చెందిన ఆటో యూనియన్ ముస్లిం సోదరుల 25 కుటుంబాలకు చెందిన 75 మంది షేక్ గౌస్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వీరికి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలు, మత్స్యకార కుటుంబాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు అందించారని గుర్తుచేశారు. కొండపిలో రెండుసార్లు స్వామి ఎమ్మెల్యేగా గెలిచాడని, కానీ అభివృద్ధి మాత్రం శూన్యమని విమర్శించారు. తాను 4 నెలల్లో అనేక అభివృద్ధి పనులు చేశానని, ఎమ్మెల్యేగా గెలుపొందితే నియోజకవర్గానికి అభివృద్ధి అంటే ఏంటో రుచి చూపిస్తానని తెలిపారు. తనతో పాటు చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్ రెడ్డి, మసనం వెంకట్రావు, తంబు రఘురామయ్య పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: పట్టణంలోని 11వ వార్డు కాశిరెడ్డి కాలనీకి చెందిన 40 కుటుంబాలు బుధవారం మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, పార్టీ రాష్ట్ర నాయకుడు బసిరెడ్డి పిచ్చిరెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గఫార్ జగనన్న పాలనలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందన్నారు. అభివృద్ధి, సంక్షేమ రెండు కళ్లుగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పరిపాలన చేస్తున్నట్లు తెలిపారు. సంక్షేమ లబ్ధిదారులంతా ఫ్యాను గుర్తుకు ఓటేసి జగనన్నను మళ్లీ సీఎం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో బాల గురవయ్య, హరిబాబు, అల్లూరయ్య, హేమలత, అమ్మన బ్రోలు రాజు, బాబు, దానంకి నాగమణి, చెన్నారాయుడు, జయంతి, దేవరకొండ లక్ష్మి, పొదిలి బ్రహ్మయ్య, నాగేశ్వరావు, కృష్ణా, పగడాల లక్ష్మీ సీహెచ్ వెంకటేశ్వర్లు, పెద్దక్క ఆంజనేయులు ఉన్నారు. పార్టీ నాయకులు కంటు గురవయ్య, శిగా కృష్ణారావు, దాసరి మురళీ, సయ్యద్ రిజ్వానాఖాలక్, వేముల శివా, పండ్ల ఖాదర్, పిల్లి రఘురామిరెడ్డి, మార్తాల వెంకటేశ్వరరెడ్డి, పులి శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

పామూరు: మండలంలోని పలు గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు 108 కుటుంబాల వారు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా బుధవారం కోడిగుంపల గ్రామానికి చెందిన కొల్లా శ్రీరాములుతో పాటు మండలంలోని పడమటి కట్టకిందపల్లె ఎస్సీ కాలనీకి చెందిన 50 కుటుంబాలు ఉడుముల మధుసూదన్‌రెడ్డి, దేవిరెడ్డి జనార్దన్‌రెడ్డి, కాకు తిరుపతయ్య ఆధ్వర్యంలో అంద్రాయేసు, సూరిపోగు చిననారాయణ, దావీదు, యాకోబు, అంద్రా చిన్న, బెజవాడ సురేష్, కరోళ్లపాడులో జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, కె.రవికిరణ్‌శర్మ, గద్దె మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన పెద్దిశెట్టి శ్రీనివాసులు, ఏడుకొండలు, రేణిమడుగు గ్రామానికి చెందిన కె.చినవెంగయ్య, బంక మస్తాన్, శ్రీను, మేకల వెంకటేశ్వర్లు, వల్లూరి బాబులు, ముత్తుసాయిలు, పామూరు పూసల గొందిలో ఏఎంసీ వైస్ చైర్మన్ చాంద్ బాషా, యూత్ మండల అధ్యక్షుడు వై.సాయికిరణ్ ఆధ్వర్యంలో 50 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ చాంద్‌బాషా కండువావేసి వైఎస్సార్ సీపీలో చేర్చుకున్నారు. కార్యక్రమంలో గట్లా విజయభాస్కర్‌రెడ్డి, అంబటి కొండారెడ్డి, నీరుకట్టు శ్రీనివాసులు, సిద్ధమూర్తి లక్ష్మీ నారాయణరెడ్డి, బొమ్మన శ్రీనివాసులు, ఇద్రి కృష్ణారెడ్డి, సిద్ధయ్య, పోకూరి బాలకృష్ణ, ఎంఏటీ నాయబ, జిలానీ, గయాజ్, శ్రీరాం శ్రీను, జాజం శ్రీరాములు, వి.వెంకట నరసయ్య, ఎస్.మాలకొండయ్య, ఈశ్వరయ్య, పి.వి.కొండారెడ్డి, ఎస్.గోపాల్, మహబూబ్‌బాషా, రాచగొర్ల గురవయ్య, అబ్దుల్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి వలసల జోరు

పొన్నలూరు: మండలంలోని మాలపాడు పంచాయతీ చెంచుపాలెం గ్రామానికి చెందిన 10 కుటుంబాల టీడీపీ కార్యకర్తలు బుధవారం వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు సిరిగిరి గోపాల్‌రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. గోపాల్ రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్ రెడ్డిపై నమ్మకంతో టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో స్వచ్ఛందంగా చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారిలో గుమ్మ వరమ్మ, గుమ్మ సుధాకర్, గుమ్మ చినమాలకొండయ్య, డబ్బుకొట్టు మల్లికార్జున, కొండమ్మ, సురేష్, ఆవుల కృష్ణ, బంకా జ్యోతి పాటు వారి కుటుంబ సభ్యులు 30 మంది ఉన్నారు.

వెలిగండ్ల: మండలంలోని మొగుళ్లూరు పల్లికి చెందిన అట్లూరి సామేలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో బుధవారం చేరారు. జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి సమక్షంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గుంటయ్య, బాలయ్య పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి



మార్కాపురం జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో రామకృష్ణ, సిద్ధయ్య మృతదేహాలు

పెద్దారవీడు: మోటార్ సైకిల్‌పై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులను గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ సంఘటన మండల పరిధిలో గొబ్బూరు దగ్గర బుధవారం తెల్లవారుజామున జరిగింది. వివరాల్లోకి వెళితే..మార్కాపురం పట్టణంలో శ్రీనివాస్ థియేటర్ ఎదురు బజారుకు చెందిన గొడుగిరి రామకృష్ణ, కోనేటి బజారుకు చెందిన దుదేకుల సిద్ధయ్యలు రెండు రోజుల క్రితం మార్కాపురం నుంచి మోటార్ సైకిల్‌పై గుంటూరులో ఉంటున్న సిద్ధయ్య అక్క దగ్గరకు వెళ్లారు. గుంటూరులో పనులు ముగించుకొని మళ్లీ మోటార్ సైకిల్‌పై మంగళవారం రాత్రి మార్కాపురం పట్టణానికి బయలుదేరారు. మార్గమధ్యలో జాతీయ రహదారి గొబ్బూరు గ్రామం దగ్గరకు రాగానే గుర్తు తెలియని వాహనం మోటర్ సైకిల్‌ని ఢీకొట్టడంతో గొడుగురి రామకృష్ణ (33), దుదేకుల సిద్ధయ్య (32)లకు తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. ఇద్దరు మంచి స్నేహితులు. పట్టణంలో సిద్ధయ్య ఐరన్ షాపులో గుమస్తా, రామకృష్ణ హెయిర్ కటింగ్ షాపులో పనిచేస్తూ జీవనం సాగించేవారు. రామకృష్ణ భార్య దివ్య, ఇద్దరు చిన్నారులు, దుదేకుల సిద్ధయ్య భార్య ఈశ్వరమ్మ ఉన్నారు. మృతుల బంధువులు కన్నీరుమున్నీరయ్యారు. మృతదేహాలను మార్కాపురం జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చంద్రబాబు మోసపు హామీలు నమ్మొద్దు


గాయంవారిపల్లిలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ సావిత్రి, దద్దాల మంజు భార్గవి


13వ వార్డు ఇంటింటి ప్రచారంలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్

హనుమంతునిపాడు: చంద్రబాబు మోసపూరిత హామీలు నమ్మొద్దని ఎంపీపీ గాయం సావిత్రి, ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాలనారాయణ యాదవ్ సతీమణి మంజు భార్గవి అన్నారు. మండల పరిధిలోని గాయంవారిపల్లి, కిచ్చంపల్లి, వేములపాడు ఎస్సీకాలనీలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవరత్నాల పథకాలతో ప్రతి ఇంటికి లబ్ధి చేకూరిందన్నారు. చంద్రబాబు కోసం రాష్ట్రంలో పచ్చ మీడియా చేస్తున్న ప్రచారాలు నమ్మొద్దన్నారు. మేనిఫెస్టోపై ప్రజలకు అవగాహన కల్పించారు. చంద్రబాబు పచ్చి మోసకారని, ఆయన్ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా దద్దాల నారాయణకు, ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కరరెడ్డికి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రుద్రపాటి శోభ, రైతు సంఘ అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి, సేవాదళ్ కార్యదర్శి గుంటక రమణారెడ్డి, సర్పంచ్ గాయం రామ క్రిష్టారెడ్డి, మహిళా సంఘ అధ్యక్షురాలు కస్తాల బేబి, బీసీ సెల్ నాయకులు కేతిబోయిన వెంకట కాశయ్య, వైస్ సర్పంచ్ ఇట్టిం కృష్ణ కొదమల దేవయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి 20 కుటుంబాలు

వేములపాడు ఎస్సీ కాలనీ వాసులు 20 కుటుంబాల వారు టీడీపీ వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. ఎస్సీకాలనీలో బూతబాటి దేవయ్య సమక్షంలో వారు పార్టీలో చేరారు. కె.పెద్ద అబ్రహాం, కొదల వంశీ, కొదమల కొండయ్య, కొదమల చిన్న దేవయ్య, కొదమల పెద్ద అబ్రహం, జుటిక రమేష్, కొదమల తిరిపాలు ఉన్నారు. మాజీ ఎంపీపీ గాయం ఈశ్వరమ్మ, రైతు సంఘ మండల అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి, బి.గుంటక రమణారెడ్డి, దేవయ్య పాల్గొన్నారు.

పామూరు: పేదల సంక్షేమంకోసం సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి మరోమారు సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి పట్టం కట్టాలని పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, ఎంపీపీ గంగసాని లక్ష్మి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య అన్నారు. పామూరులో బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి రామిరెడ్డి, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, ఏఎంసీ వైస్ చైర్మన్ చాంద్‌బాషా, సింగిల్‌విండో చైర్మన్ పువ్వాడి సుజాత, గట్లావిజయభాస్కర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, అంబటి కొండారెడ్డి, చల్లా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి పట్టం కట్టాలని జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, దద్దాల సోదరిలు వరలక్ష్మి, పుష్ప, శ్రీదేవిలు అన్నారు. సీఎస్‌పురంతో పాటు మండలంలోని డీజీపేట, నల్లమడుగుల, బొంతవారిపల్లె, దర్శిగుంట్ల, ఒబ్బిరెడ్డిపల్లి, బోడావులదిన్నె గ్రామాల్లో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గత 5 సంవత్సరాల్లో అమలుచేసిన పథకాలు వివరించారు. జేసీఎస్ కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, దద్దాల వరలక్ష్మి, పుష్ప, వరకుమారి, పులమ్మ, శ్రీదేవి, నారాయణ స్వామి ఆలయ మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు బొర్రాజు రమణయ్య, రేగులగడ్డ భాగ్యలక్ష్మి, సింగిల్‌విండో డైరెక్టర్ వాడా లక్ష్మిరెడ్డి సర్పంచ్ యు.సుదర్శనం, కృపారావు, రేగులగడ్డ పెదనరసింహులు, బత్తుల మాలకొండయ్య, చీపి వెంకటరమణయ్య, చెవుల తిరుపతయ్య, ఆర్.చిన నరసింహులు, పందిటి ఆంథోని, పందిటి వెంగళ రావు తదితరులు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్‌లో...

కనిగిరి రూరల్: సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం పట్టణంలోని అన్ని వార్డుల్లో, మండలంలోని అన్ని గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, శ్రేణులు ముమ్మర ప్రచారం చేశారు. పట్టణంలోని 13 వ వార్డులోని బొగ్గుల గొంది కాలనీ కౌన్సిలర్ సయ్యద్ రిజ్వానా ఖాలక్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ జగనన్నతోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ జరిగిందన్నారు. పార్టీలకతీతంగా నవరత్నాల పథకాలను అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌దేనన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నను మళ్లీ సీఎం చేయాలన్నారు. ఫ్యాను గుర్తుకు ఓటేసి దద్దాల నారాయణ యాదవ్‌ను ఎమ్మెల్యేగా, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించి జగనన్నను మళ్లీ సీఎం చేయాలని కోరారు. ఏఎంసీ చైర్మన్ సీహెచ్ సాల్మన్‌రాజు, మాజీ ఏఎంసీ చైర్మన్ వైఎం సరితారెడ్డి, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, ఆర్ మాణిక్యరావు, కౌన్సిలర్లు రామనబోయిన ప్రశాంతి, వేల్పుల వెంకటేశ్వర్లు, పెన్నా ఏడుకొండలు, నక్కా రామకృష్ణా, దేవరాజ్, పోతిరెడ్డి రాజా, తమ్మినేని సుజాత, జాస్మిన్, దాసరి మురళీ, శ్రీరాం సతీష్, దేవకి సత్యావతి, పులి విజయలక్ష్మి, దేవకి రాజీవ్, ఎస్‌కే కరీమున్ ఖాశింసా, పసుపులేటి దీప, ఎస్‌కే ఖాజా, చింతం శ్రీను, జి.అబ్రహాంలింకన్, వాసవీ సత్ర సముదాయాల జాతీయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, పార్టీ రాష్ట్ర, జిల్లా కార్యదర్శులు బసిరెడ్డి పిచ్చిరెడ్డి, సిరుప గోవర్ధన్‌రెడ్డి, జిలానీ, ఫయాజ్, ఎస్‌కే రహీం, ఎస్‌కే ఖాశింసా, గృహ సారథులు ఎస్‌డీ కమాల్ వలి, ఎస్‌కే రఫీ, గుడిపాటి నాయబా, ఎస్‌కే ఖాశింసా, సయ్యద్ నాయబా, ఎస్‌డీ సుభాని, ఎస్‌కే మౌలాలి, ఎస్‌కే షకీల్, సయ్యద్ నన్నేసా, కొండారెడ్డి పల్లి రసూలా, ఎస్‌డీ నూర్, ఎస్‌కే చాంద్, వలీ, మన్సూర్, ప్యారీజాన్, నజీబ్, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

అఖండ మెజారిటీతో గెలిపించాలి

మద్దిపూడి: వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కొండపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను అఖండ మెజారిటీతో గెలింపించాలని మద్దిపూడి సర్పంచ్ కదిరి భాస్కర్, ఇనుకొల్లు సుబ్బారెడ్డి, ఇనుకొల్లు పిచ్చిరెడ్డి బుధవారం ఓటర్లను అభ్యర్థించారు. సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే తిరిగి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. సర్పంచ్ కదిరి భాస్కర్, వైఎస్సార్ సీపీ మండల నాయకులు ఇనుకొల్లు సుబ్బారెడ్డి, ఇనుకొల్లు పిచ్చిరెడ్డి, బోనుబోయిన నరసింహారావు, దారుకుమల్లి గోవిందరెడ్డి, ఇనుకొల్లు శ్రీనివాసరెడ్డి, మాలపాటి కొండారెడ్డి, ఆకుల రమణారెడ్డి, పల్లకి బసిరెడ్డి, ఇనుకొల్లు శేషిరెడ్డి ఉన్నారు.

విస్తృతంగా ప్రచారం

కొండపి(సింగరాయకొండ): మండలంలో వైఎస్సార్ సీపీ శ్రేణుల ప్రచారం విస్తృతంగా సాగుతోంది. డాక్టర్ ఆదిమూలపు సురేష్, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలను గెలిపించాలని కోరారు. ప్రచారంలో ప్రజల నుంచి మంచి స్పందన లభించడంతో పార్టీ శ్రేణుల్లో జోష్ పెరిగింది.

టంగుటూరులో..

టంగుటూరు: మంత్రి, కొండపి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఇద్దరిని ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని అనంతవరం గ్రామం సర్పంచి ఉప్పలపాటి శ్రీనివాసరాజు అన్నారు. తేటుపురం, తాళ్ళపాలెం, పసుకుదురు గ్రామాల్లో బుధవారం ప్రచారం నిర్వహించారు. ఏవీఎస్‌రాజు, ఎంపీటీసీ కసుకుర్తి కోటేశ్వరరావు, శారీమందిర్ వెంకటేశ్వర్లు, జిల్లా చంద్ర, ఉప్పలపాటి నాగరాజు, ఉప్పలపాటి సుబ్బరాజు, కన్నా వెంకట్రావు, కన్నా శ్రీను, నంబర్ శ్రీను, మద్రి భాస్కరరెడ్డి, రాజు వేణుగోపాలరెడ్డి, రాజు నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


వేములపాడులో వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ నేతలు


పామూరులో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, నేతలు


డీజీపేటలో ప్రచారం చేస్తున్న వైస్ ఎంపీపీ, ఇతర నేతలు


దుగ్గిరెడ్డిపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


అవంతవరంలో ఓట్లు అభ్యర్థిస్తున్న సర్పంచి ఉప్పలపాటి శ్రీనివాసరాజు


నేతివారిపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ శ్రేణులు

క్లుప్తంగా

నియోజకవర్గ అభివృద్ధి సురేష్‌తో సాధ్యం


మాట్లాడుతున్న రావినూతల కోటి

మద్దిపూడి: నియోజకవర్గం అభివృద్ధి రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సురేష్‌తో సాధ్యమవుతుందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రావినూతల కోటిమాదిగ బుధవారం అన్నారు. మద్దిపూడిలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ 30 ఏళ్లుగా ఎమ్మార్పీస్ ఉద్యమ సెంట్‌మెంట్‌ను వాడుకుని మాదిగ నాయకులు టీడీపీని బలపరచడం అన్యాయమన్నారు. ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ నాయకత్వంలో మాదిగలకు విద్య, ఉద్యోగ, రాజకీయ, సంక్షేమ రంగాల్లో న్యాయమైన వాటాకోసం పోరాటం చేస్తున్నామన్నారు. డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీస్ జిల్లా కార్యదర్శి గండి జోసఫ్, రేణమాల మాదిగ, ఒనుకూరి పవన్ కుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

కూలిన విద్యుత్ స్తంభాలు

మద్దిపూడి: మండలంలో గత రాత్రి భారీ వర్షంతో కూడిన ఈదురుగాలులు వీచడంతో మండలంలో 30 విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి. చెట్లు ఒరిగాయి. బ్యారన్ రేకులు, పందిళ్లు పడిపోయాయి. చేలల్లో వర్షపునీరు నిలిచింది. చెట్లు విరిగి రహదారులపై, స్తంభాలు ఇళ్లపై పడిపోయాయి. దీంతో మండలంలోని 18 పంచాయతీల్లో విద్యుత్ సరఫరాకు దాదాపు 17 గంటల పాటు అంతరాయం ఏర్పడింది. బుధవారం ఉదయం నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ శాఖ సిబ్బంది శ్రమించి మరమ్మతులు చేసి విద్యుత్ పునరుద్ధరించారు.

అన్ని సామాజిక వర్గాలు జగనన్న వైపే


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న లాకా వెంగళరావుయాదవ్

సీఎస్‌పురం(పామూరు): రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాల ప్రజలు జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు సిద్ధంగా ఉన్నారని అఖిలభారత బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు లాకా వెంగళరావుయాదవ్ తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దళారులతో పనిలేకుండా నేరుగా లబ్ధిదారులకు చేరవేయడం పార్టీలకు, కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించడంతో వెనుకబడిన వర్గాలు, బీసీలు, మైనారిటీలు అన్ని వర్గాల ప్రజలు సీఎం జగన్‌పై అభిమానంతో ఉన్నారన్నారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు పేరు చెబితే గుర్తుకు వచ్చే పథకం ఒక్కటీ లేదని, జగన్‌పేరు చెబితే నవరత్న పథకాలు గుర్తుకొస్తాయన్నారు. సచివాలయ వ్యవస్థ ఏర్పాటు ద్వారా ప్రభుత్వ పాలనను ప్రజలకు చేరువచేసి గ్రామ స్వరాజ్యం తీసకువచ్చారన్నారు. పేదలకు, సామాన్యమైన వ్యక్తులకు ఎమ్మెల్యే, ఎంపీ టిక్కెట్లను ఇచ్చి మీకు మంచి జరిగి ఉంటేనే నాకు ఓటువేయమని అడిగిన దమ్మున్న ఏకైక నాయకుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ఎన్నికల్లో ఫ్యాన్‌గుర్తుపై ఓటేసి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్‌ను ఎమ్మెల్యేగా, డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఎంపీగా గెలిపించాలని ఆయన కోరారు. కేబీఆర్ విద్యాసంస్థల డైరెక్టర్ కదిరి పార్థసారది, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, పార్టీ టీయూసీ జిల్లా అధ్యక్షుడు మేకల బాలుయాదవ్, జేసీఎస్ కన్వీనర్ బైరెడ్డి తిరుపతి రెడ్డి, పులిమి ఆదినారాయణ, మన్నేపల్లి పెద్దన్న, ఇండ్లా బాలయ్య, తోట అశోక్, సంగిశెట్టి వాసు, రుస్సుం రఫి పలువురు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతో అభివృద్ధి సాధ్యం


పాకలలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బత్తుల సుప్రజ

సింగరాయకొండ: కొండపి నియోజకవర్గ అభివృద్ధి వైఎస్సార్ సీపీ వల్లే సాధ్యమని ఆర్టీసీ నెల్లూరు జోన్ చైర్మన్ బత్తుల సుప్రజ అన్నారు. మండలంలోని పాకల పంచాయతీ అంబేడ్కర్ నగర్, అరుంధతి నగర్‌లో బుధవారం సాయంత్రం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు. అభివృద్ధి జరగాలంటే రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్, ఒంగోలు ఎంపీ చెవిరెడ్డి భాస్కరరెడ్డి వల్లే సాధ్యమన్నారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించడం వలన కలిగే ప్రయోజనాన్ని ప్రజలకు వివరిస్తూ ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీటీసీలు గోళ్లమూడి అశోక్ కుమార్‌రెడ్డి, ఏపూరి శ్రీనివాసులు, కోడూరి అంకయ్య, ఉప సర్పంచ్ బల్లెల ప్రభాకర రెడ్డి, కేశవరపు కృష్ణారెడ్డి, పిచ్చిరెడ్డి, వాయిల శ్రీను, వాయిల పున్నయ్య, కాలేషా, షేక్ పర్వీన్, బుర్ల భాస్కరరెడ్డి, బల్లెకూర సుబ్బారావు, పాలెపు మాధవరావు, రాఘవులు, తిరుపాలు, ఈతముక్కల మాధవరావు, ప్రళయ కావేరి చంద్ర, రమేష్‌రెడ్డి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

ఒక్క అవకాశం ఇవ్వండి


జరుగుమల్లి అరుంధతి నగర్‌లో ఎన్నికల ప్రచారంలో మంత్రి సురేష్ కుమార్తె ప్రిస్టి

జరుగుమల్లి (సింగరాయకొండ): మండలంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేసి అన్ని గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దుతామని మంత్రి సురేష్ కుమార్తె ప్రిస్టి అన్నారు. జరుగుమల్లి మండల కేంద్రంలోని అరుంధతి నగర్ లో బుధవారం కొండపి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ కె. పున్నారావు, ఉప సర్పంచ్ దుంపా అనిల్‌కుమార్ రెడ్డి, ఎంపీటీసీ భిక్షాలు, తగరం రూబెన్, తదితరులు పాల్గొన్నారు.

95.79 శాతం పోలింగ్ నమోదు

కొండపి (సింగరాయకొండ): సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా కొండపి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి పోస్టల్, హోం ఓటింగ్ 95.79 శాతం నమోదైనట్లు కొండపి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.కుమార్ తెలిపారు. పీఓలు, ఏపీఓలు, ఇతర పోలింగ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 1624 ఉండగా, 1553 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారన్నారు. హోం ఓటింగ్ 156 మందికి 152 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని ఆర్ఓ తెలిపారు. ఇప్పటి వరకు పోస్టల్ బ్యాలెట్ 95.79 శాతం, హోమ్ ఓటింగ్ శాతం 97.44 గా నమోదైందని చెప్పారు.

అనుమతి లేని వాహనంపై కేసు నమోదు

కొండపి (సింగరాయకొండ): ఎన్నికల నియమావళి కి విరుద్ధంగా అనుమతి లేకుండా తిరుగుతున్న వాహనం పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కృష్ణ బాజీ బాబు బుధవారం తెలిపారు. ఎటువంటి అనుమతులు లేకుండా టీడీపీ జెండాలు కట్టి తిరుగుతున్న వాహనం ఫ్లెయింగ్ స్క్వాడ్ టీంకు కనిపించగా విచారించారు. కేసు నమోదు చేసి వాహనాన్ని స్టేషన్‌కు తరలించారు.

48 మద్యం బాటిళ్లు స్వాధీనం


మద్యం బాటిల్స్‌తో సెబ్ సీఐ నరహరి

సింగరాయకొండ: ప్రభుత్వ మద్యం దుకాణం నుంచి 48 మద్యం బాటిళ్లను దుకాణం సూపర్‌వైజర్ అక్రమంగా తరలిస్తుండగా ముందస్తు సమాచారంతో సెబ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సంఘటన బుధవారం జరుగుమల్లి మండలం సతుకుపాడు వద్ద జరిగింది. కామేపల్లి ప్రభుత్వ మద్యం దుకాణంలో సూపర్‌వైజర్‌గా కొండపి మండలం వెన్నూరుకు చెందిన వ్యక్తి పని చేస్తున్నాడు. ఇతను గత కొంతకాలంగా అధిక మొత్తంలో అక్రమంగా మద్యం అమ్ముతున్నాడు. దీంతో ఇతనిని పట్టుకుని మద్యం బాటిల్స్‌తో పాటు, మోటారు సైకిల్, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకుని కేసు రిజిష్టరు చేసి కోర్టుకు హాజరుపరచినట్లు సీఐ నరహరి వివరించారు. ఎస్సై సీహెచ్ దయాకర్, హెడ్ కానిస్టేబుల్ వెంకట్రావు, కానిస్టేబుల్స్ మీరావలి, బాలాజి, ప్రసాద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పొగాకు అత్యధిక ధర రూ. 299

కొండపి (సింగరాయకొండ): స్థానిక పొగాకు వేలం కేంద్రంలో బుధవారం నిర్వహించిన వేలం పొగాకు అత్యధిక ధర రూ. 299 పలికిందని వేలం నిర్వహణాధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు. కట్టవారిపాలెం, నరసింగోలు గ్రామాలకు చెందిన రైతులు 1038 బేళ్ళను తీసుకొని రాగా 964 బేళ్ళు కొనుగోలయ్యాయి. గరిష్ట ధర రూ. 299, కనిష్ట ధర రూ. 205, సరాసరి ధర రూ. 260.91 పలికింది. 21 మంది పాల్గొన్నారు.

మంత్రి సురేష్ గెలుపు కోసం కృషి చేయాలి


పొన్నలూరులో మాట్లాడుతున్న వెంగళరావు

పొన్నలూరు: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కొండపి నియోజకవర్గంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ గెలుపు కోసం దళితులు పని చేయాలని దళిత సంఘాల ఐక్య వేదిక జాతీయ అధ్యక్షుడు చప్పిడి వెంగళరావు కోరారు. పొన్నలూరులో బుధవారం మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు సక్రమంగా అమలై దళిత ప్రజలు అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి సీఎంగా చేయాలన్నారు. కూటమి నాయకుల మాయ మాటలను నమ్మకుండా దళితులు ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి, మంత్రి ఆదిమూలపు సురేష్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు పత్రా బంగారం, అంబేడ్కర్ సేవా సమితి కన్వీనర్ చవల సురేష్, మాల యువసేన జిల్లా అధ్యక్షుడు మేడికొండ విద్యాసాగర్, మాదిగ చైతన్య వేదిక రాష్ట్ర కన్వీనర్ లక్కెపోగు వెంకట్రావు, మెండా శ్రీరాములు, చుండి మార్క్, చుండి జేమ్స్, చుండి పెద్ద సుబ్బారావు పాల్గొన్నారు.

